# సురక్ష.. ఆరోగ్యానికి శ్రీరామరక్ష



వల్లూరుపాలెంలో వృద్ధునికి మందుల కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



పెనుమాకలంకలో ఆరోగ్య కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

## పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

**తోట్లవల్లూరు:** జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష లాంటివని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వల్లూరుపాలెం ఎంపీయూపీ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం శుక్రవారం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి రోగులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్య రక్షణే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని తెలియజేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సాయిప్రసన్న ఆధ్వర్యంలో సుమారు 800 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు అనూరాధ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ రాజేంద్ర, వైస్ ఎంపీపీలు శివారెడ్డి, వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నం, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెదపూడి గ్రామంలో...**

**పెదపూడి(మొవ్వ):** ఇంటింటికీ వైద్యం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమానికి విశేష స్పందన లభిస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిరలు పేర్కొన్నారు. మొవ్వ మండలం పెదపూడిలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 812మంది వైద్య సేవలు అందుకున్నారు. గ్రామ సర్పంచ్ తాతా రజిని శిబిరాన్ని ప్రారంభించారు. .

**ప్రతీ ఒక్కరి ఆరోగ్యరక్షణే ప్రభుత్వ ధ్యేయం..**

**పామర్రు:** ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు సచివాలయం-4 వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. వైద్య శిబిరంలో ఎమ్మెల్యే వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సురక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆర్బీకే అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ కె కస్తూరి, ఉప



పామర్రులో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

సర్పంచ్ బాల వెంకటేశ్వరరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, పార్టీ నేతలు బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, మాధవరెడ్డి, భాస్కరరెడ్డి, పెద వెంకటరెడ్డి, సజ్జా సుబ్రమణ్యం, పామర్రు కార్యదర్శి అబ్దుల్‌సలీం, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**పేదల పాలిట పెన్నిధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి**

**మండవల్లి:** పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల అవసరాలతో పాటు వారి ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష తీసుకు వచ్చి 14 రకాల వైద్య పరీక్షలు, 172 రకాల మందులను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. మండలంలోని పెనుమాకలంకలో ఎంపీపీ స్కూల్ వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను ఎమ్మెల్యే డీఎన్నార్ పరిశీలించారు. జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, జిల్లా వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్ నేతల నాగరాజు, ఎంపీటీసీ మోరు వెంకటరమణ, మెండా సురేష్, ముంగర మల్లిఖార్జునరావు, చావలిపాడు శ్రీను, ఉప సర్పంచ్ ఘంటసాల రంగబాబు, సీఏసీఎస్ అధ్యక్షుడు ఘంటసాల వెంకటరాజు, విజయవాడ, ఏలూరు వైద్యులు, పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజల ముంగిటకే కార్పొరేట్ వైద్య సేవలు**

**పమిడిముక్కల:** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ముంగిటకే కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మండలంలోని వీరంకి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఏవిధమైన ఖర్చు లేకుండా గ్రామంలో కార్పొరేట్ వైద్యం అందుతోందని, వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యులు అఖిల, బాలాజీ రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ వెంకట రమణకుమారి, వైస్ ఎంపీపీ గంజాల సీతారామయ్య, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, పార్టీ నేతలు మహేష్, శ్రీను, శివ రామకృష్ణ, కోటంరాజు, మస్తాన్‌రావు పాల్గొన్నారు.

**ఇతర రాష్ట్రాలకూ ఆదర్శం...**

**కైకలూరు:** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ఆరోగ్య సేవలు ఇతర రాష్ట్రాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. కైకలూరు మండలం భుజబలపట్నం, కలిదిండి మండలం చినతాడినాడ గ్రామాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని పేర్కొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం

**రిమ్మనపూడి(పామర్రు):** ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన అందిస్తోందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. రిమ్మనపూడి గ్రామ శివారు జువ్వనపూడి వారి గూడెం, అంకామ్మగుంట ప్రాంతాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు అభివృద్ధి చెందితే దేశం బాగుపడుతుందని నమ్మిన సీఎం జగన్ అన్నారు. మహిళల ఆర్థిక పురోభివృద్ధికి నవరత్న పథకాలను ప్రవేశ పెట్టి వాటి ద్వారా ప్రతీ మహిళ లక్షాధికారి కావాలనే ఉద్దేశ్యంతో పథకాలను అందిస్తున్నారని అన్నారు.

**అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యం...**

కుల మత ప్రాంత పార్టీ అనే తేడాలేకుండా అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని అన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తోందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మిన ప్రభుత్వం ఇది అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల పత్రాలను ప్రజలకు అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

# నవరాత్రి మహోత్సవాలు జయప్రదం చేయండి

**గుడివాడటౌన్:** వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పద్మావతి దంపతుల ఆధ్వర్యంలో పెద ఎరికపాడులో నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. హనుమంతరావు నివాసంలో శుక్రవారం నవరాత్రి మహోత్సవాల బ్రోచర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వంగలపూడి కనకబాబు, వైఎస్సార్ సీపీ నేతలు కె.ఆంజనేయప్రసాద్, జ్యోతుల శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మండవల్లిలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు**

**మండవల్లి:** మండలంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు 15వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు శుక్రవారం పేర్కొన్నారు. మండవల్లిలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో 15 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. 25న గ్రామోత్సవం నిర్వహిస్తారన్నారు. 26న అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. లోకుమూడి దత్తాశ్రమంలో 15 నుంచి 24 వరకు శరన్నవరాత్రోత్సవాల నిర్వహించనున్నట్లు ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గురజాడ ఉదయ్‌శంకర్ పేర్కొన్నారు. కోటి కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభిస్తారన్నారు.



# లయన్స్‌క్లబ్ ప్రగతి సేవలు అభినందనీయం

**గుడివాడరూరల్:** పశు పోషకుల అభివృద్ధికి లయన్స్‌క్లబ్ ఆఫ్ ప్రగతి గుడివాడ వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల వ్యవసాయ సలహా కమిటీ డైరెక్టర్ జోగి సోములు పేర్కొన్నారు. మండల పరిధిలోని బిళ్లపాడు పంచాయతీ ఏరియాలో ఉన్న చిన ఎరుకపాడు గ్రామంలో లయన్స్‌క్లబ్ ప్రగతి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపద్రష్ట ఫౌండేషన్‌వారి సౌజన్యంతో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన పశు పోషకులకు మిక్చర్‌ను అందచేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ వేణు, లయన్స్‌క్లబ్ ప్రగతి అధ్యక్షుడు వై.రవీంద్రనాథ్, ఉపాధ్యక్షుడు నల్లారి శేషగిరిరావు, క్లబ్ జిల్లా నేతలు ఉపద్రష్ట రాంబాబు, వేణుబాబు, సుబ్బారావు, వీరశేఖర్, కేశవరావు, రాజు, చింతయ్య, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.



పశు పోషకులకు మిక్చర్ అందజేస్తున్న సోములు, లయన్స్‌క్లబ్ సభ్యులు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కైకలూరు:** విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని కై కలూరు టౌన్ విద్యుత్‌శాఖ ఏడీ శ్రీనివాసమూర్తి శుక్రవారం తెలిపారు. కై కలూరు టౌన్ సబ్‌స్టేషన్ పరిధిలో కై కలూరు, రాచపట్నం, గోపవరం, ఆటపాక, తామరకొల్లు గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందన్నారు.

**నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత**

**గుడివాడటౌన్:** విద్యుత్ సబ్‌స్టేషన్, లైన్‌ల మరమ్మతుల కారణంగా పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వివిధ దశల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

**నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల**

**పెదపారుపూడి:** మండల కేంద్రమైన పెదపారుపూడిలోని విద్యుత్ సబ్‌సేష్టన్‌లో, విద్యుత్ లైన్ల మరమ్మతుల నియమిత్తం శనివారం విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.

## క్లుప్తంగా

### గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు



**గుడివాడరూరల్:** గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు ప్రజలకు అందాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణాలను చేపడుతున్నారని ఎంపీడీవో అనగాని వెంకటరమణ పేర్కొన్నారు. మండలంలోని కల్వపూడి అగ్రహారం, రామనపూడి గ్రామంలో నిర్మాణమవుతున్న సచివాలయ భవనం, ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనుల పురోగతిని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చొరవతో మండలంలో ఇప్పటి వరకు చాలా అభివృద్ధి పనులు చేపట్టామని, త్వరలోనే ఈ భవనాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జ్ హౌసింగ్ ఏఈ పృథ్వీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

### సర్వేంద్రియానాం నయనం ప్రధానం



**గుడివాడటౌన్:** మనిషిలోని ప్రతి అవయవం ముఖ్యమైనది అయినప్పటికీ నేత్రాలు ఎంతో కీలకమైనవని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఫ్రెండ్స్ ప్రోగ్రెసివ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో అత్యధిక కార్నియా(ఐబాల్స్) సేకరించిన గాదె మోహన్ బాబును శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మ నిషి మరణించిన తరువాత కూడా సమాజాన్ని చూపించగల శక్తి కళ్లకు మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 280 జతల కార్నియాలు సేకరించడం అభినందనీయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఫ్రంట్ కన్వీనర్ డీఆర్‌టీ ప్రసాద్, కె.పార్వతీశ్వరరావు, సయ్యద్‌గఫార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 21న ప్రత్యేక లోక్ అధాలత్



**గుడివాడటౌన్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అధాలత్ జయప్రదం చేయాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం కోరారు. కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అధాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న మోటార్ వెహికల్ కేసులు, రెవిన్యూ అనుబంధ కేసులు పరిష్కరించుకోవాలని తెలిపారు. అందుకు ప్రతి శాఖ వారు సహకరించాలన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

### రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్‌గా శొంఠి వెంకటేశ్వరరావు



వెంకటేశ్వర రావు

**పమిడిముక్కల:** మండలంలోని హనుమంతపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు శొంఠి వెంకటేశ్వరరావును ఏపీ గౌడ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరి జి.అనంతరాము ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్‌గా రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్‌కు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శొంఠి కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్‌గా నియమితులైన వెంకటేశ్వరరావును ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, జెడ్పీటీసీ సభ్యుడు వెంకట రమణకుమారి, పార్టీ నేతలు అభినందించారు.

## ఎలుకల నివారణకు మందు పంపిణీ

**మొవ్వ:** సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొవ్వ మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో ఎలుకల నివారణ మందు(బ్రోమోడియోలోన్) పంపిణీ చేశారు. సామూహిక ఎలుకల నివారణ ద్వారా ఎలుకల ఎద్దడిని తగ్గించవచ్చని మొవ్వ ఏడీఏ ఎస్ శ్యామల సూచించారు. ఇందులో భాగంగా మండల కేంద్రం మొవ్వ ఆర్బీకే కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఏడీఏ పాల్గొని ఎలుకల నివారణకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఉప సర్పంచ్ రామ్మోహనరావు, ఏవో కే శివప్రసాద్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మండవ రత్నగిరి, విఏఏలు నాగరాజు, కవిత, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సమాజ అవగాహన అవసరం

**గుడివాడటౌన్(నందివాడ):** విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన ఉంటే మంచి భవిష్యత్ ఉంటుందని రూరల్ సీఐ ఏసుబాబు అన్నారు. నందివాడ జిల్లా పరిషత్ హైస్కూల్ జూనియర్ కళాశాలలో బాల బాలికలకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. తొలుత బాల్యవివాహం నిషేధ చట్టం-2006ను విద్యార్థులకు వివరించారు. ప్రస్తుతం సమాజాన్ని పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాటికి అలవాటు పడటం వలన విద్యతో పాటు భవిష్యత్ దెబ్బతింటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల ఆదాం, ఎస్సై శిరీష, ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలి

**గుడివాడ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎంటర్ ప్రెన్యూరియల్ మైండ్ సెట్ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్(ఈఎండీపీ)-2021 అమల్లో భాగంగా ఢిల్లీకి చెందిన సర్వే టీమ్ శుక్రవారం స్థానిక ఎస్‌జీవీఎస్‌జీ మున్సిపల్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులతో ఇన్‌ట్రాక్ట్ అయ్యారు. గతంలో 9వ తరగతిలో ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌ల వినియోగం, విద్యార్థులు ఏ మేరకు వాటిని సద్వినియోగం చేస్తున్నారు అనే అంశాలను సేకరించేందుకు పైలట్ సర్వే కొశ్చనరీ ఇచ్చి విద్యార్థులను పరిశీలించారు. విద్యార్థులను బెస్ట్ ఎంటర్ ప్రెన్యూరియల్‌గా తీర్చిదిద్దడానికి ఈ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఎంపీడీ ట్రైనర్‌లు టి.దాసు, పి.వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు

**పామర్రు:** స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు శుక్రవారం నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్న పాల సేకరణ కేంద్రం అధ్యక్షుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ హైస్కూల్‌లో గత ఏడాది పదవ తరగతి ఇంగ్లిష్, తెలుగు మీడియంలలో ప్రథమ స్థానం సాధించిన చాట్ల అమూల్య, దాసరి రుక్మిణమ్మలకు కేంద్రానికి వచ్చిన లాభాలలో కొంత భాగాన్ని నగదు ప్రోత్సాహకంగా అందజేశామన్నారు.



## వైఎస్ జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

**ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ**
**కలిదిండి మండల వైఎస్సార్ సీపీ కీలక సమావేశం**

**కైకలూరు(కలిదిండి):** రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 95 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా రావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. కలిదిండి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు అధ్యక్షతన ఎందుకు ఆంధ్రాకు జగనన్నే కావాలి కార్యక్రమ నిర్వహణపై సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు,వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు మండలస్థాయి శిక్షణ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా, వైద్యం, సంక్షేమం, తాగు నీరు, రోడ్లు ఇలా ప్రతి గ్రామంలోనూ మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రజల ఆశీస్సులు వైఎస్సార్‌సీపీకి మెండుగా ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీరావు, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మీ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు తిరుమాని రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గద్దె ఆనంద్ కుమార్, సర్పంచ్ మసీముక్కల మారుతి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పట్ల అవగాహన అవసరం



పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఎస్.ఇందిరాదేవి తదితరులు

**గుడివాడటౌన్:** క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నివారణ సులువవుతుందని ప్రభుత్వ ఏ రియా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎస్.ఇందిరాదేవి అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్రెస్ట్ క్యాన్సర్‌పై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో అత్యధికంగా సంభవించేది బ్రెస్ట్ క్యాన్సర్ అని తెలిపారు. ప్రాథమిక దశలోనే క్యాన్సర్‌ను గుర్తించి పూర్తిగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభి వృద్ధి కమిటీ చైర్మన్ ఎంవీ నారాయణరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు అర్జా ప్రసాద్, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింతా రామకృష్ణ, సభ్యులు ఈశ్వర వెంకటేశ్వరరావు, జె.వెంకటేశ్వరరావు, కుటుంబరావు, తిరుపతయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.